

అదును దాటాక వానలు..!

◆ రెండు రోజులుగా అక్కడక్కడ వర్షం ◆ గురువారం నాడు ఉమ్మడి జిల్లాలో మోస్తరు వాన



యల్లనూరులో గురువారం నాడు కురుస్తున్న వర్షం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

ఖరీఫ్ అదును దాటాక జిల్లాలో అక్కడక్కడ వర్షపాతం నమోదవుతోంది. గడిచిన రెండు రోజులుగా వేరువేరు ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షపాతం నమోదయింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యాక జూన్ నెలలో అత్యధికంగా వర్షపాతం నమోదయినప్పటికీ జులై నెలలో పూర్తిగా వర్షాభావం నెలకొంది. ప్రధాన పంట అయిన వేరుశనగను రైతులు సాగు చేసుకోలేకపోయారు. ఆగస్టు ప్రారంభంలో ఇక వేరుశనగ వేసినా దిగుబడులు రావని రైతులు ఈ పంట సాగు చేసుకోలేరు. ఇక ప్రత్యామ్నాయమై మార్గం కానుంది. ఇకపోతే రెండు రోజులు పడుతున్న వర్షాలతనైనా రైతులకు కొంత ఊరట లభించనుంది. పడిన అరొకర వర్షాలకే కొంత మంది రైతులు పంటలు సాగు చేసియున్నారు. జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల్లో ఇప్పటికి పంటలు సాగై ఉన్నాయి. ఆ పంటలకైనా కొంత నీటి సమస్య తగ్గే అవకాశాలు కనిపిస్తున్నాయి.

విడపనకల్లులో మోస్తరు వర్షం

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురువారం నాడు వర్షం కురిసింది. విడపనకల్లులో మోస్తరు వర్షపాతం నమోదయింది. 42 మిల్లీమీటర్ల మేరకు వర్షపాతం పడింది. ఆ తరువాత బొమ్మనహాళ్, కణేకల్ మండలాల్లోనే కాకుండా అనంతపురం నగరంలోనూ రాత్రి వర్షపాతం నమోదయింది. అటు సత్యసాయి జిల్లాలోనూ పుట్టపర్తితో పాటు పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. మొత్తంగా చూసినప్పుడు ఈ నెలలో 18 మిల్లీమీటర్లు ఇప్పటి వరకు కురవాల్సి ఉండగా 11 మిల్లీమీటర్లు నమోదయింది. సాధారణం కంటే తక్కువే అయినా జులై నెలతో పోలిస్తే కొంత మెరుగ్గానే పడినట్టయింది. జులై నెలలో సాధారణ వర్షపాతం 63.9 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 24.4 మిల్లీమీటర్ల మాత్రమే పడింది. అంటే సాధారణం కంటే 61 శాతం వర్షపాతం లోటుంది. ఈ నెలలోనూ సగటున 40 శాతంపైగానే వర్షపాతం పడాల్సి ఉంది. రెండు రోజులుగా పడుతున్న వర్షాలతో సాధారణ వర్షపాతం స్థాయికి ఈ నెలలో వచ్చే అవకాశాలున్నట్టు అధికారులు అంచనా వేస్తున్నారు. మొత్తంగా జూన్ నుంచి ఇప్పటి వరకు చూస్తే మాత్రం సాధారణం కంటే అధిక వర్షాలే పడినట్టు కనిపిస్తున్నాయి. జూన్ నెలలో సాధారణ వర్షపాతం 61 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 147.7 మిల్లీమీటర్లు నమోదయింది. సాధారణం కంటే 142.1 శాతం అధికంగా పడింది. జులై నెలలో సాధారణం 63.9 మిల్లీమీటర్లకుగానూ 24.4 మిల్లీమీటర్లు నమోదయింది. సాధారణం కంటే 61.8 శాతం తక్కువగా పడింది. ఈనెలలోనూ ఇంకా సాధారణ వర్షపాతం నమోదవలేదు. మొత్తంగా సీజన్ ప్రారంభం నుంచి చూస్తే 141.2 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా 181 మిల్లీమీటర్లు పడింది. సాధారణం కంటే 28 శాతం అధికంగా వర్షపాతం నమోదయింది.

ప్రత్యామ్నాయమే దిక్కు

ఖరీఫ్‌లో అనంతపురం జిల్లాలో ఎనిమిది లక్షల ఎకరాల్లో పంటలు సాగవాల్సి ఉండగా రెండు లక్షల ఎకరాల్లో మాత్రమే ఇప్పటి వరకు పంటలు సాగయ్యాయి. ఆరు లక్షల ఎకరాలకుపైగా బీడుంది. సాగుకు కీలకమైన జులై నెలలోనే పడకపోవడంతో ఇక ప్రధాన పంటల సాగు చేయడం సాధ్యపడదు. దీంతో ఇక ప్రత్యామ్నాయ పంటల వైపే రైతులు వెళ్లక తప్పదు. ఈ మేరకు జిల్లా వ్యవసాయ శాఖ ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించింది. ఏ మేరకు ఈ పంటలు సాగు చేయవచ్చున్న అంచనాలను ఇది వరకే వేశారు.




సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలో కురుస్తున్న వర్షం

జీడిపల్లి రిజర్వాయర్‌కు కృష్ణా జలాలు

ప్రజాశక్తి-బెళుగుప్ప

జీడిపల్లి రిజర్వాయర్ వైపు కృష్ణా జలాలు పరవళ్లు తొక్కుతున్నాయి. శ్రీశైలం మల్యాల నుంచి కష్ణా జలాలు రాగులుపాడు పంప్ హౌస్‌కు బుధవారం చేరుకున్నాయి. అక్కడి నుంచి రెండు పంపులు ద్వారా జీడిపల్లికి కష్ణ జలాలను పంపుతున్నారు. గురువారం ఐదు గంటలకు జీడిపల్లి రిజర్వాయర్‌కు నీరు చేరుకున్నాయి. ఈ సందర్భంగా హెచ్ఎన్ఎస్ అధికారి ఫక్రుద్దీన్ మాట్లాడుతూ జీడిపల్లి సామర్థ్యం 1.68 టిఎంసిలు కాగా గురువారం నాడు 0.24 క్యూసెక్కులు చేరిందని, వారం రోజుల్లో మొత్తం వచ్చే అవకాశం ఉందన్నారు. కష్ణా జలాలు రావడంతో నీటిని చూసేందుకు పెద్ద ఎత్తున రైతులు, ప్రజలు రిజర్వాయర్ వద్దకు పెద్దఎత్తున చేరుకున్నారు.



జీడిపల్లి రిజర్వాయర్ వైపు వస్తున్న కృష్ణా జలాలు

నేడు తాగునీటి సరఫరా కార్మికుల నిరసన

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

ధీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ శ్రీ సత్యసాయి , శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకం కార్మికులు శుక్రవారం నాడు అనంతపురం కలెక్టరేట్ ఎదుట నిరసన చేపడుతున్నట్లు సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి తాగునీటి సరఫరా పథకం కార్మికుల యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు జి.ఓబులు తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో శ్రీ సత్యసాయి, శ్రీరామ్ రెడ్డి తాగునీటి సరఫరా పథకం ద్వారా 2000 గ్రామాలకు తాగునీరు అందిస్తూ ఎన్నో సంవత్సరాలుగా 1300 మంది కార్మికులు పని చేస్తున్నారని తెలిపారు. ఈ సంస్థలను నిర్వీర్యం చేసి రద్దు చేసే కుట్రలో భాగంగా 2023 సంవత్సరంలో గత ప్రభుత్వం క్వాలిటీ కంట్రోల్ క్వాలిటీ అష్యూరెన్స్‌కమిటీ (క్యూసి, క్యూఏ) రిపోర్ట్ ఇచ్చిందన్నారు. దీని వల్ల సగం మంది కార్మికులు తొలగించబడుతారని తెలిపారు. ఇప్పటికే పని భారంతో ఉన్న కార్మికులను పొమ్మనకుండా పొగ పెట్టడమే అవుతుందన్నారు. అందుకే దీనిని రద్దు చేయాలన్నారు. శ్రీసత్యసాయి, శ్రీరామిరెడ్డి కార్మికులకు బకాయి జీతాలు, పిఎఫ్, ఇయస్ఐ, చెల్లించాలని, సమ్మె సందర్భంగా జరిగిన ఒప్పదం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నేడు కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టి, కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయనున్నట్లు తెలిపారు. కార్మికులు అందరూ హాజరై జయప్రదం చేయాలని యూనియన్ నాయకులు కె.ఉపేంద్ర, తిప్పేస్వామి, కె.రాము, మధుసూదన, జి.రాము, అర్.ఎర్రిస్వామి కోరారు.

అనంతపురం నగరానికి రింగ్ రోడ్డు నిర్మించాలి

పార్లమెంట్‌లో ఎంపీ అంబికా లక్ష్మినారాయణ

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అనంతపురం నగరానికి రింగ్ రోడ్డు నిర్మించాలని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మినారాయణ కోరారు. గురువారం న్యూఢిల్లీలోని పార్లమెంట్‌లో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయంపై ఎంపీ మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ పెరుగుతున్న జనాభా దృష్ట్యా అనంతపురం నగరానికి రింగ్ రోడ్డు నిర్మించాలని రోడ్డు, ట్రాన్స్‌పోర్ట్ మంత్రిని కోరారు. దీనిపై కేంద్ర మంత్రి నితన్ గడ్కారీ స్పందించారు. అనంతపురం రింగు రోడ్డుపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



పార్లమెంట్‌లో మాట్లాడుతున్న ఎంపీ



విరాళాలు సేకరిస్తున్న ప్రజాశక్తి విలేకరులు, సిబ్బంది

వయనాడ్ బాధితుల కోసం
ప్రజాశక్తి ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

కేరళ రాష్ట్రం వయనాడ్ తలెత్తిన విపత్తుతో ప్రాణాలు కోల్పోయి నిరాశ్రయులైన వారి కుటుంబ సభ్యుల సహాయార్థం ప్రజాశక్తి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో గురువారం నాడు నగరంలో విరాళాల సేకరణ చేపట్టారు. ప్రజాశక్తి సిబ్బంది, పాత్రికేయులు అనంతపురం నగరం టవర్ క్లాక్ సర్కిల్, సుభాష్ రోడ్, కమలానగర్‌లోని వ్యాపార సముదాయాలకు వెళ్లి సహాయ నిధి సేకరణకు విరాళాలు అర్థించారు. స్వచ్ఛందంగా దుకాణం దారులు, చిరు వ్యాపారులు, పాదచారులు, కార్మికులు, మహిళలు స్పందించి వారికి తోచినంత నగదును అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. విరాళాలు అందించిన వారికి ప్రజాశక్తి సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ ఎన్.వేణుగోపాల్, జిల్లా ఇన్‌ఛార్జి మురళి, డెస్క్ ఇన్‌ఛార్జి శివప్రకాశ్, సిబ్బంది డేవిడ్, రవిచంద్ర, సుధాకర్, రామాంజినేయులు, చెన్నకేశవులు, గిరి, తిమ్మప్ప, బన్సీలాల్ నాయక్ పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు టిడిపి నాయకుల సన్మానం

బొమ్మనహాల్ : నూతన తహశీల్దార్ సి.మునివేలును గురువారం టిడిపి మండల కన్వీనర్ బలరామిరెడ్డి, మాజీ జడ్పిటిసి జగన్నాథ్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో సన్మానించారు. వారు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా భూమి సమస్యలు పరిష్కరించడానికి కృషి చేయాలని కోరారు. ప్రధానంగా అర్హులకు ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారితో పాటు దేవగిరి అప్పారావు, గ్యాస్ గోవిందు, గోనెహాల్ కేశవరెడ్డి, ఎల్‌బి నగర్ వెంకటేశులు ఉన్నారు.

ఉన్నత ఆశయాలతో జీవించిన వ్యక్తి ఎంవి.రమణ

అంతిమయాత్రలో పాల్గొన్న రాజకీయ, ప్రజాసంఘాల నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

మనిషి జీవించి ఉండగా ప్రజల కోసం పనిచేయడమే కాకుండా ఉన్నతమైన ఆశయాలతో తాను మరణించిన తర్వాత పరోక్షంగా సమాజానికి ఉపయోగపడాలనే ఆలోచనతో చివరి కోరికగా తాను మరణించిన తర్వాత తన పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందించాలనే ఆశయం చాలా గొప్పదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకష్ణ తెలియజేశారు. బుధవారం నాడు మరణించిన సిపిఐ సీనియర్ నాయకుడు ఎన్‌వి.రమణ అంతిమయాత్రను గురువారం నగరంలో నిర్వహించారు. వామపక్ష, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాల నాయకులు అంతిమయాత్రలో పాల్గొన్నారు. రమణ పార్థవదేహాన్ని సిపిఐ కార్యాలయం ప్రభుత్వ మెడికల్ కళాశాలకు తీసుకుని వచ్చి వైద్యాధికారులకు అప్పగించారు. ఈ సందర్భంగా రామకష్ణ మాట్లాడుతూ ఎన్‌వి.రమణ విద్యార్థి దశ నుంచి మరణించేంతవరకు పార్టీ సిద్ధాంతాన్ని కట్టుబడి ప్రజల కోసం సేవ చేసిన వ్యక్తి అన్నారు. తన తండ్రి కోరికను గౌరవించి ఎంవి.రమణ పార్థివ దేహాన్ని మెడికల్ కళాశాలకు అందజేసిన ఆయన కుమారుడు వేణుగోపాల్, కోడలు సునీతల మనో ధైర్యాన్ని అభినందిస్తున్నానన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్, పి.రామచంద్రయ్య, సిపిఐ రాష్ట్ర వర్గ సభ్యులు కె.రామాంజనేయులు, అనంతపురం, సత్యసాయి జిల్లాల కార్యదర్శులు సి.జాఫర్, ఎం. వేమన్న యాదవ్, సిపిఎం రాష్ట్ర నాయకులు జి.ఓబులు, మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్, టిడిపి నాయకులు గంగారామ్, లచ్చి తదితరులు పాల్గొన్నారు.



అంతిమయాత్రలో పాల్గొన్న వామపక్ష, ప్రజాసంఘాల నాయకులు

ఎట్టకేలకు కొత్త భవనంలోకి రాయదుర్గం రైల్వేస్టేషన్

అరకొరగానే మౌలిక వసతులు - ప్రయాణికులకు తప్పని ఇబ్బందులు

ప్రజాశక్తి-రాయదుర్గం

సుమారు 120 ఏళ్ల సుదీర్ఘ చరిత్ర కల్గిన రాయదుర్గం రైల్వే స్టేషన్ దీర్ఘకాలం అనంతరం నేడు (శుక్రవారం) కొత్త భవనంలోకి మారనుంది. స్టేషన్ భవన నిర్మాణానికి సుమారు రూ. 7 కోట్లు, ప్లాట్ ఫారం విస్తరణ, ఇతర అభివృద్ధి పనులకు కలిపి మొత్తం రూ. 9.2 కోట్లు ఖర్చు చేసినా మౌలిక వసతులు అంతమాత్రంగానే ఉన్నాయి. ఈ భవన నిర్మాణానికి సుమారు 13 ఏళ్లు పట్టింది. అయినా ప్రయాణికులకు విశ్రాంతి గది, టాయ్‌లెట్లు, తాగునీటి కొళాయిలు, కూర్చునేందుకు బెంచీలు, కుర్చీలు, సమకూర్చలేదు. ప్లాట్‌ఫారంపై కనీసం వీధి దీపాలు, దుకాణాల ఏర్పాటు చేయలేదు. ప్లాట్‌ఫారంపై కేవలం వంద మీటర్ల మేర మాత్రమే పైకప్పు షెల్టర్ ఉంది. మిగిలిన చోట, రెండో ప్లాట్ ఫారంపై కుర్చీలు, బెంచీలు, పైకప్పు లేవు. ఎక్స్‌ప్రెస్ రైళ్లు ఆగేందుకు 1వ ప్లాట్ ఫారం మాత్రమే అనువుగా ఉంది. రెండో ప్లాట్ ఫారం పొడవు తక్కువగా ఉండటం వల్ల ఎక్స్‌ప్రెస్ రైలు ఆగినప్పటికీ ప్రయాణికులు రైలు నుంచి 6 అడుగులు దిగాల్సి ఉంది. కొత్త భవనం వద్ద నిర్మాణ సామగ్రి అలాగే ఉంది. ఒక ప్లాట్‌ఫారం నుంచి మరో ప్లాట్‌ఫారం వెళ్లేందుకు ఏర్పాటుచేసిన ఫుట్ ఓవర్ బ్రిడ్జి ముఖద్వారం ఎత్తు 6 అడుగుల మాత్రమే ఉండటంతో ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బందులు తప్పవు. రాత్రివేళ ఆటోలు కూడా అందుబాటులో ఉండవు. రాయదుర్గం గార్మెంట్ ఉత్పత్తులకు ప్రసిద్ధి. ఉత్పత్తులను ఇక్కడి నుంచి దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు ఎగుమతి చేస్తుంటారు. అయితే పార్సిల్ బుకింగ్ సదుపాయం లేదు. రిజర్వేషన్ కౌంటర్ ఉన్నప్పటికీ ఉదయం 8 నుంచి మధ్యాహ్నం వరకు మాత్రమే ఉంటుంది. సాయంత్రం 6 గంటల వరకూ రిజర్వేషన్ కౌంటర్ పని చేసేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.



ఎక్స్‌ప్రెస్ రైళ్లను ఆపాలి

రాయదుర్గం మీదుగా రోజూ బెంగళూరు-హొస్పేట, యశ్వంతపూర్-కారటిగి, చిక్కజాజూరు- గుంతకల్లు రైళ్లు ప్రయాణిస్తాయి. ప్రతి సోమవారం మైసూరు-షిరిడి, బుధవారం షిరిడి-మైసూరు ఎక్స్‌ప్రెస్ రైలు ఆగుతుంది. ఈ మార్గం మీదుగా మైసూరు-వారణాసి, యశ్వంత్‌పూర్- జైపూర్, యశ్వంతపూర్-టాటానగర్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు వెళ్తున్నప్పటికీ ఆగవని వాటిని ఆపాలన్న డిమాండ్లు ఉన్నాయి. కదిరిదేవరపల్లి-తిరుపతి రైలును రైల్వే మార్గం అభివృద్ధి, మరమ్మతుల పేరిట 9 నెలలుగా ఆపేశారు. రాయదుర్గం మీదుగా శివమొగ్గ-చెన్నై రైలును దారి మళ్లించారు. రాయదుర్గం-తుమకూరు కొత్త రైలు మార్గం 2007-08లో రైల్వే పింక్ బుక్‌లో నమోదై మంజూరైంది. 207 కిలోమీటర్ల నూతన రైలు మార్గ నిర్మాణానికి 2011లో భూమి పూజ చేశారు. మూడు, నాలుగేళ్లలో పూర్తి కావాల్సిన ఈ మార్గం 13 ఏళ్లు గడిచినా సగం కూడా పూర్తి కాలేదు. తుమకూరు ఎంపి సోమన్న రైల్వే శాఖ సహాయ మంత్రిగా ఉన్నందున మంత్రి, అనంతపురం ఎంపి అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు చొరవ తీసుకొని రాయదుర్గం-తుమకూరు రైలు మార్గం నిర్మాణం సకాలంలో పూర్తి చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం రాయదుర్గం మీదుగా వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లను రాయదుర్గం జంక్షన్‌లో ఆపేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. కాగా రెండో ప్లాట్ ఫారం విస్తరణ, మరోలైన్ ఏర్పాటు, నీటి ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణం, తదితర పనులను రూ. 8.7 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టేందుకు టెండర్లు పిలిచినట్లు నైరుతి రైల్వే ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగదీష్‌సాయి తెలిపారు.

సజావుగా స్కూల్ కమిటీల ఎన్నిక

బొమ్మనహాల్ : మండల వ్యాప్తంగా గురువారం ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించిన స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ(ఎస్ఎంసి) ఎన్నికలు సజావుగా జరిగాయని ఎంఇఒ ఈరన్న తెలిపారు. 9 జడ్పీ హైస్కూళ్లు, ఎంపిపి పాఠశాలల్లో హెచ్ఎంల అధ్యక్షతన పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు. ఎస్ఎంసి ఛైర్మన్, మెంబర్ల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగింది. దాదాపు అన్ని పాఠశాలల్లో ఛైర్మన్లుగా పురుషులు, వైస్ ఛైర్‌పర్సన్లుగా మహిళలు ఎంపికయ్యారు. దీనిపై కొన్ని చోట్ల మహిళా విద్యావంతులు అసంతృప్తి వ్యక్తం చేశారు.

రాయదుర్గం : పట్టణంలోని రుద్రమదేవి బస్తీ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం వరలక్ష్మి ఆధ్వర్యంలో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఏర్పాటైంది. ఛైర్‌పర్సన్‌గా కె.ఆదిలక్ష్మి, వైస్ ఛైర్‌పర్సన్‌గా డి.రజిని ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గుమ్మగట్ట మండలంలోని భూపసముద్రం జడ్పీ హైస్కూల్‌లో హెచ్ఎం కె.ఆనందరావు, సచివాలయ ఉద్యోగి పాలయ్య, పిసి మంజునాథ, మహిళా పోలీస్ ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఎస్ఎంసి కమిటీని ఎన్నుకున్నారు. ఛైర్మన్‌గా బి.సిద్దేసులు, వైస్‌ఛైర్మన్‌గా అజయ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పాఠశాలలోని 3 నుంచి 8వ తరగతి వరకూ తరగతికి ముగ్గురు చొప్పున కమిటీ మెంబర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మున్సిపల్ కళ్యేమఠం హైస్కూల్‌లో హెచ్ఎం రవికుమార్ కమిటీని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్, ఎస్ఎంసి ఎక్స్‌అఫిషియో మెంబర్ పొరాలు శిల్ప ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఎస్ఎంసి ఛైర్‌పర్సన్‌గా కె.పార్వతి, వైస్ ఛైర్మన్‌గా డి.సత్యనారాయణ, కమిటీ సభ్యులుగా నాగభూషణ్, బసవరాజు, వన్నూరు, మల్లికార్జున్, సునీత, జ్యోతి, సుమంగళి, ప్రభావతి, మానస, శశికళ, కో ఆప్షన్ మెంబర్లు జయన్న, రవిలను ఎన్నుకున్నారు.



బొబ్బర్లపల్లిలో ఎన్నికైన వారికి సన్మానం...

మహంతపురం, నిజవల్లి ఎన్నికలు వాయిదా

కుందుర్పి : మండల వ్యాప్తంగా 53 పాఠశాలలకు గానూ 51 పాఠశాలల్లో ఎన్నికలు నిర్వహించా మని, మహంతపురం, నిజవల్లి పాఠశాలల్లో వాయిదా వేశామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మళ్లీ నిర్వహిస్తామని ఎంఇఒ తిప్పేస్వామి తెలిపారు. మహంతపురంలోని ఎంపియుపి పాఠశాల ఎస్ఎంసి ఎన్నిక సమయంలో టిడిపి, వైసిపి నాయకుల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఎస్ఐ వెంకటస్వామి తెలిపిన వివరాలు.. ఉదయం 10 గంటలకు ఎన్నిక నిర్వహించేందుకు అధికారులు సిద్ధం కాగా విద్యార్థుల తల్లిదండ్రులు చేరుకొన్నారు. ఓ విద్యార్థి పాఠశాలకు రాకపోయినా ఉపాధ్యాయులు హాజరు పట్టికలో నమోదు చేశారన్న విషయంపై వాగ్వాదానికి దిగారు. మాటా మాటా పెరిగి టిడిపి, వైసిపి నాయకులు పరస్పరం దాడులు చేసుకున్నారు. పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకుని ఇరు పార్టీల నాయకులను పాఠశాల నుంచి బయటకు పంపించారు. ఘర్షణపై పూర్వాపరాలు పరిశీలించి కేసులు నమోదు చేస్తామని తెలిపారు. దీనిపై ఎంఇఒ తిప్పేస్వామిని వివరణ కోరగా మహంతపురం ఎంపియుపి, నిజవల్లి జడ్పీ హైస్కూల్ పాఠశాలల్లో అనివాఆర్య కారణాల వల్ల ఎన్నికలు వాయిదా వేశామని తెలిపారు.

బ్రహ్మసముద్రం : మండలంలోని 50కి గానూ 42 పాఠశాలల్లో ఎస్ఎంసి ఎన్నికలు నిర్వహించి నట్లు ఎంఇఒలు ఓబుళపతి, కృష్ణానాయక్ టిడిపి మండల కన్వీనర్ పాలబండ్ల శ్రీరాములు తెలిపారు. మండల వ్యాప్తంగా 34 ప్రాథమిక, 6 ప్రాథమికోన్నత, 10 ఉన్నత మొత్తం 50 పాఠశాలలు ఉన్నాయి. అందులో గుడిపల్లి, యనకల్లు, ఎరడికెర, కోనాపురం ప్రాథమిక పాఠశాలలు, పడమటి కోటిపల్లి ప్రాథమికోన్నత పాఠశాల, కోనాపురం, రాయలప్పదొడ్డి, ఎరిడికెర ఉన్నత పాఠశాలల్లో ఎన్నికలను వాయిదా వేశారు. త్వరలోనే నూతన కమిటీ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లతో మండల కేంద్రంలో సమావేశం నిర్వహిస్తామని ఎంఇఒలు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాల్లో లక్ష్యాలను చేరుకోవాలి

కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్



హౌసింగ్ అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం

ఇళ్ల నిర్మాణాల్లో హౌసింగ్ అధికారులు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ ఆదేశించారు. గురువారం సాయంత్రం అనంతపురం నగరంలోని ఆదిమూర్తి నగర్‌లో ఉన్న జిల్లా హౌసింగ్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. రికార్డులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, రికార్డుల రూమ్ ని శుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. హౌసింగ్ కార్యాలయానికి ఐఎస్ఒ 9001:2015 సర్టిఫికెట్ గుర్తింపు వచ్చేలా అన్ని రకాల ప్రమాణాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం డ్వామా సమావేశ మందిరంలో హౌసింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణాలను వెంటనే మొదలుపెట్టి పురోగతి సాధించాలన్నారు. 100 రోజుల్లో 5 వేల నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రభుత్వం లక్ష్యం కేటాయించిందన్నారు. హౌసింగ్ డిఈలు, ఏఈలు, వర్క్ ఇన్స్‌పెక్టర్లకు హౌసింగ్ పరిధిలోని పథకాలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అందించే సాయం, ఇతర వివరాలపై అవగాహన కలిగి ఉండడం అత్యంత ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ ఎప్పుడు ఎలాంటి సమాచారం కావాలన్నా తెలియజేసేలా స్పష్టతతో ఉండాలని ఆదేశించారు. 2014-19 మధ్యకాలంలో ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన పెండింగ్ బిల్స్ కూడా లబ్ధిదారులు అడగడం జరుగుతోందని అధికారులు తెలుపగా, ఇందుకు సంబంధించి ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో హౌసింగ్ పీడీ శైలజ, డిఈలు కృష్ణారావు, శ్రీమన్నారాయణ, విజయభాస్కర్, హనుమప్ప, రంగస్వామి, ఏఈలు, వర్క్ ఇన్స్‌పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

కుందుర్పి తహశీల్దార్‌గా ఎస్‌పి.శ్రీనివాసులు

కుందుర్పి : నూతన తహశీల్దార్‌గా ఎస్‌పి. శ్రీనివాసులు గురువారం బాధ్యతలు చేపట్టారు. ఆయనను రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే శాలువాలు, పూల మాలలతో సన్మానించారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ రైతులు, విద్యార్థులు, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.



ఎస్‌పి.శ్రీనివాసులు

నేడు మూడు రైళ్లు రద్దు

రాయదుర్గం : పట్టణంలోని రైల్వేస్టేషన్‌లో కార్యకలాపాలను కొత్త భవనంలోకి మార్చుతున్న నేపథ్యంలో సిగ్నలింగ్ వ్యవస్థను మార్చేందుకు ఈ నెల 9వ తేదీ(శుక్రవారం) రాయదుర్గం మీదుగా ప్రయాణించే మూడు రైళ్లను రద్దు చేసినట్లు నైరుతి రైల్వే హుబ్లీ డివిజన్ ముఖ్య సమాచార అధికారి డాక్టర్ మంజునాథ్ కనమడి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. చిక్కజాజూరు-గుంతకల్లు, హొస్పేట -బెంగళూరు మధ్య ప్రయాణించే 3 రైళ్లను శుక్రవారం రాయదుర్గం మీదుగా కాకుండా హొస్పేట, అమరావతి కాలనీ, దావణగెరె, చిక్కజాజురు మార్గంలో ప్రయాణిస్తాయని ఆయన తెలిపారు.

చంద్రబాబు చొరవతో శరవేగంగా అభివృద్ధి

ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ


సెంట్రల్ వర్సిటీలో ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సిఎం చంద్రబాబు ప్రత్యేక చొరవతో అభివృద్ధి పనులు శరవేగంగా ప్రారంభమయ్యాయని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ అన్నారు. గురువారం మండలంలోని జంతులూరు వద్ద నిర్మిస్తున్న సెంట్రల్ యూనివర్సిటీలో అడ్మినిస్ట్రేషన్ బ్లాక్, బాలికల వసతి గృహాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా యూనివర్సిటీ భవన నిర్మాణాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 2014-19 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీ నిర్మాణ పనులను చేపట్టిందన్నారు. అయితే 2019-24 మధ్యకాలంలో వైసిపి ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీని పట్టించుకోకుండా మూలకేసిందన్నారు. దీంతో ఎక్కడికక్కడ అభివృద్ధి పనులు నిలిచిపోయాయన్నారు. 2024లో తిరిగి కూటమి ప్రభుత్వం అధికారం వచ్చిన తర్వాత ఆగిన భవనాల నిర్మాణాలు శరవేగంగా ప్రారంభమయ్యాయన్నారు. ఎంతో పేరుగాంచిన సెంట్రల్ యూనివర్సిటీ శింగనమల నియోజకవర్గంలో నిర్మించడం అదృష్టమన్నారు. అత్యంత వెనుకబడిన జిల్లాకు సెంట్రల్ యూనివర్సిటీ కావాలని అప్పట్లో చంద్రబాబు చేసిన ప్రయత్నమే ఇక్కడికి యూనివర్సిటీ వచ్చిందన్నారు. ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు కూడా ఇక్కడ విద్యనభ్యసించడం నియోజకవర్గానికి ఒక ఐకాన్‌గా మారుతుందన్నారు.

కంటి పరీక్షలు


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

అనంతపురం : డాక్టర్ అక్బర్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో డాక్టర్ అక్బర్ నేతృత్వంలో గుత్తిలో ఉన్న భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ డిపోలో దాదాపు 200 మందికి ఉచితంగా పరీక్షలు నిర్వహించారు. ఇందులో కంటిలో లెన్స్ పెట్టే విధానం, క్యాటరాక్ట్ ఆపరేషన్‌కు 30 మంది, టెర్జియం ఆపరేషన్ 10మందిని సెలెక్ట్ చేశారు. వీరికి ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ ద్వారా డాక్టర్ అక్బర్ కంటి ఆసుపత్రిలో ఆపరేషన్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అక్బర్, డాక్టర్ రాణి ఐశ్వర్య, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ అనిష్ రమేష్, మేనేజర్ లాల్‌మోహన్, అసిస్టెంట్ మేనేజర్ కృష్ణ గోపాల్‌సింగ్, అసోసియేట్ ఎగ్జిక్యూటివ్ ఎస్.అరుణ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

స్కూల్ కమిటీ ఛైర్మన్ల నియామకం


పుట్లూరు మోడల్ పాఠశాల ఛైర్మన్ ఓబుల్‌రెడ్డి

పుట్లూరు : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల స్కూల్ కమిటీ ఛైర్మన్‌గా బాలాపురం గ్రామానికి చెందిన నారాయణస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రిన్సిపల్ ఓబుల్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించిన విద్యార్థుల తల్లిదండ్రులకు నారాయణస్వామి కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు. కాగా కదవకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటీ వైస్‌ఛైర్మన్‌గా సిపిఎం కార్యదర్శి ఎస్.సూరి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.


కదవకల్లు వైస్‌ఛైర్మన్ సూరి

శింగనమల : మండలంలోని గుమ్మేపల్లిలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ శ్రీవాస్, వైస్‌ఛైర్మన్ గౌతమిని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచి దేగల లలితమ్మ, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి, నాయకులు దేగల శ్రీనివాసులు, ప్రవీణ్‌కుమార్, శివయ్య, బాల బ్రహ్మ ఆచారి, అమర్నాథ్, వెంకటేష్, జి.కృష్ణమూర్తి, మల్లికార్జున, నాగభూషణ, వడ్డే రామాంజనేయులు, కురుబ నల్లప్ప, లక్ష్మీనాథ్, తదితరులు పాల్గొన్నారు.


శింగనమల మండలం గుమ్మేపల్లిలో మాట్లాడుతున్న టిడిపి నేత దేగల


పామిడిలో స్కూల్ కమిటీ ఛైర్మన్లను సన్మానిస్తున్న నాయకులు

పామిడి : మండల వ్యాప్తంగా గురువారం పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాకమిటీ ఛైర్మన్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణంలోని మోడల్ స్కూల్ ఛైర్మన్‌గా మోదిన్, రేవ వార్డు హైస్కూల్ కమిటీ ఛైర్మన్‌గా చంద్రశేఖర్‌రెడ్డి, ఉలవాలకట్ట సమీపంలో ఉన్న స్కూల్ కమిటీ ఛైర్మన్‌గా ఆంజనేయులు, ప్రభుత్వ టీసీ హైస్కూల్ కమిటీ ఛైర్మన్‌గా హరిత, ఖాదర్‌పేట ప్రాథమిక పాఠశాల కమిటీ ఛైర్మన్‌గా సంజీవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గజరాంపల్లి ప్రాథమిక పాఠశాల, ఖాదర్‌పేట ఉన్నత పాఠశాల ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కత్తిమల ప్రభాకర్‌చౌదరి, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవ, గోసేవీరా, వైస్ ఎంపిపి మహేష్, బొమ్మ మోహన్, అన్నపూగారి కుమార్, పసుల శ్రీరాములు, వడ్డే శివ, తెల్‌బాషా, తిమ్మప్ప, హమాలీ గోపాల్, అశోక్, బెల్గాం షెక్షావలి, పట్టణ మండల టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరులో మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు

ఆత్మకూరు : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎన్నికల్లో స్కూల్ కమిటీ ఛైర్మన్‌గా ఎం.బొమ్మయ్య, వైస్‌ఛైర్మన్‌గా ఆదిలక్ష్మితోపాటు 15మంది కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ శ్రీనివాసులు, హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌బాబు, వెంకటనారాయణ, రవీంద్రరెడ్డి, కార్తీక్, దాసు, కందుల ఓబుళపతి, ఓబుళపతి, అక్కులన్న బొమ్మయ్య, లక్ష్మీదేవి, శీనా, ఆనంద్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బెలుగుప్ప : బెలుగుప్ప జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ కమిటీ ఛైర్మన్‌గా బోయ రుద్రయ్య, వైస్‌ఛైర్మన్‌గా లక్ష్మీనరసమ్మను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మాధవరెడ్డి, ప్రధానోపాధ్యాయుడు వెంకటప్రసాద్, ఎస్ఐ శివ, ఎస్ఓ నాగలక్ష్మయ్య, తగ్గుపర్తి వెంకటనాయుడు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

గార్లదిన్నె : మండలంలో 45 ప్రాథమిక, ప్రాథమికోన్నత ప్రభుత్వ పాఠశాలలు ఉండగా కల్లూరు ఆర్ఎస్ స్కూల్ తప్ప మిగిలిన 44 పాఠశాలల్లో కమిటీ ఛైర్మన్, వైస్‌ఛైర్మన్లు ఎన్నికయ్యారు. ఎంపి ఎన్నికలను మండల విద్యాధికారి తారా చంద్రానాయక్ పర్యవేక్షించారు. ఈ ఎన్నికల్లో ఎక్కువగా అధికార పార్టీ నాయకులు చెప్పిన వారే పోటీలో నిలవడంతో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పంటల నమోదు తప్పనిసరి

జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

ప్రజాశక్తి-నార్పల

ఖరీఫ్‌లో పంటలు సాగు చేసిన రైతులు తప్పనిసరిగా ఈపంట నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ సూచించారు. గురువారం మండలంలోని బొందలవాడ, బండ్లపల్లి గ్రామాల్లో చేపట్టిన ఈపంట నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయ అధికారిణి తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పంటల స్థితిగతులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటలు సాగు చేసిన రైతులు రైతుసేవా కేంద్రాల వారికి తెలియజేసి ఈక్రాప్ నమోదు చేయించుకోవాలన్నారు. ఈ పంట నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే పథకాలకు అర్హులు అవుతారన్నారు. లేకుంటే నష్టపోతారన్నారు. మండలంలో ఖరీఫ్-2024 కాలానికి సంబంధించి 15,382 ఎకరాల్లో సాగు చేశారన్నారు. ఆయా రైతులు ఈ పంట నమోదు చేసుకోవడం వల్ల ఏదేని ప్రకృతి విపత్తులు సంభవిస్తే ప్రభుత్వ సాయానికి అర్హులు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చన్న వీరస్వామి, వ్యవసాయ విస్తరణ అధికారి రాము, బొందలవాడ, బండపల్లి గ్రామ వ్యవసాయ అధికారులు, గ్రామ రెవెన్యూ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

బుక్కరాయసముద్రం : సెప్టెంబర్ -15వ తేదీ వరకూ ఈ-క్రాప్ నమోదు చేసుకోవచ్చని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ తెలిపారు. గురువారం మండలంలోని దయ్యాలకుంటపల్లి గ్రామంలో ఈపంట నమోదును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో పంటలు సాగు చేసిన రైతులందరూ తప్పనిసరిగా ఈక్రాప్ బుకింగ్ చేసుకోవాలన్నారు. కేవలం నెల రోజుల వ్యవధి మాత్రమే ఉన్నందున సామాజిక మాధ్యమాలు గ్రామాల్లో దండోరా వేయించి రైతులకు తెలియజేయాలన్నారు. అదేవిధంగా కౌలుకు భూములు తీసుకున్న రైతులు పంట సాగు హక్కు పత్రాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి, ఎంపిటిసి వెంకటశివారెడ్డి, రైతు సేవా కేంద్ర ఇన్‌ఛార్జి నరేష్, రైతులు పాల్గొన్నారు.


పంట నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారిణి ఉమామహేశ్వరమ్మ

అలాగే మండలంలోని పసలూరు కొత్తపల్లి, రేకులకుంట గ్రామాల్లో చేపట్టిన ఈపంట నమోదును ఉద్యానవన శాఖ అధికారిణి శైలజా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండల వ్యాప్తంగా రైతులు సాగు చేసిన పంటలను ఈ పంట నమోదు చేయించుకుంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే ఇన్‌పుట్ సబ్సిడీ, బీమా, పంట నష్ట పరిహారాలు, బ్యాంకు రుణాలు వంటి వాటికి వర్తిస్తాయన్నారు. ఎంఐడిహెచ్ 2024 ఆర్థిక సంవత్సరంలో భాగంగా కొత్తగా నాటిన చీనీ, మామిడి, జామ, బంతిపూల తోటలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన, వ్యవసాయ సిబ్బంది అనూషా, నదియా, జోష్ణ, మునికుమార్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం



సర్టిఫికెట్లు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం : అనంతలక్ష్మీ ఇంజనీరింగ్ కళాశాలలో కళాశాల జాతీయ సేవా పథకం, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ, అనంతపురం జిఎస్‌టి సెంట్రల్ సంయుక్తంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా 130 మంది విద్యార్థులు, అధ్యాపకులు రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి ఇండియన్ రెడ్‌క్రాస్ రక్తనిధి వారు అభినందన పత్రం అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రామమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ అనంతరాముడు, జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ జి.అనిత, కళాశాల ప్రిన్సిపాల్ ఎన్.రామమూర్తి, నైపుణ్యాభివృద్ధి సంచాలకులు ఎం.సురేంద్రనాయుడు, జిఎస్‌టి సెంట్రల్ విభాగం ఇన్స్‌పెక్టర్లు ఎన్.మైథిలి, బి.లోకేష్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వారి రక్తానిధి సిబ్బంది హరికృష్ణ బందం, కళాశాల జాతీయ సేవా పథకం కార్యక్రమ అధికారి ఖలీల్‌బాషా, నవీన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సిపిఐ సీనియర్ నాయకుడికి నివాళి

అనంతపురం : సిపిఐ సీనియర్ నాయకులు ఎం.వి రమణ మృతికి పలువురు నాయకులు నివాళులర్పించారు. ఇందులోఉ భాగంగా మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, టిడిపి నాయకులు పోతుల లక్ష్మీనరసింహులు, గంగారం, లక్ష్మినరసింహులు వేర్వేరుగా ఎం.వి.రమణ మృతదేశానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో మేయర్ వసీం, జెసిఎస్ జిల్లా కన్వీనర్ శివారెడ్డి, కార్పొరేటర్లు అనిల్‌కుమార్‌రెడ్డి, రహంతుల్లా, రాజీవ్‌కాలనీ సర్పంచి ఆషాబీ, కన్వీనర్ హుసేన్ ఉన్నారు.

20న ఉచిత కంటి వైద్యశిబిరం

పామిడి : స్థానిక వాసవీ కళ్యాణ మండపంలో ఈనెల 20వ తేదీన లయన్స్ క్లబ్ పామిడి, శంకర కంటి ఆసుపత్రి బెంగళూరు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ల మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు లయన్స్ క్లబ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నల్లపాటి తిరుపతినాయుడు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తహాశీల్దార్లను కలిసిన నాయకులు

పుట్లూరు : నూతనంగా బాధ్యతలు స్వీకరించిన తహాశీల్దార్ శేషారెడ్డిని టిడిపి నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిశారు. తహాశీల్దార్‌ను కలిసిన వారిలో టిడిపి జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి సుదర్శన్‌నాయుడు, క్లస్టర్ యూనిట్ సభ్యులు శివశంకర్‌రెడ్డి, ఆదినారాయణ, వెంకట్‌నాయుడు, బీసీ సెల్ అధ్యక్షుడు తీర్థమయ్య, రవిచంద్రనాయుడు, ఐటిడిపి నరసింహా, గంగయ్య, రామంజి, దీవాన్, తదితరులు ఉన్నారు.

పామిడి : నూతన తహాశీల్దార్ శ్రీధర్‌మూర్తిని జనసేన పార్టీ మండల అధ్యక్షులు ధనుంజయ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు వేణుగోపాల్, పెన్న ఓబులేసు, లాలూస్వామి, శ్రీనివాసులు, నక్కా రామాంజనేయులు, తాడిపత్రి సిద్ధయ్య, డాక్యానాయక్, వన్నూరువలి, నవీన్, సురేష్, రవితేజ, గోపాల్, ప్రవీణ్, సుంకప్ప, అశోక్, రామాంజనేయులు, వెంకటేష్, బోయ అంజి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువులను సద్వినియోగం చేసుకోవాలి

వజ్రకరూరు : మండల వ్యాప్తంగా రైతు సేవా కేంద్రాల్లో ఉన్న ఎరువులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి శుభకర్ కోరారు. గురువారం మండలంలోని చిన్న ముష్టూరు, నింబగల్లు, రేణుమాకులపల్లి గ్రామాల్లో రైతులు సాగు చేసిన కంది, వేరుశనగ పొలాలను పరిశీలించి రైతులకు సలహాలు,సూచనలు ఇచ్చారు. రైతులు పంట పొలాలకు మందులు పిచికారి చేయాలన్నారు. మండల వ్యాప్తంగా రైతు సేవాకేంద్రాల్లో కావాల్సినంత డిఎపి, యూరియాను మార్క్‌ఫెడ్ వారి సమన్వయంతో సరఫరా చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది అక్షిత, వన్నప్ప, గంగాధర్, రామ్మూర్తి పాల్గొన్నారు.

12, 13, 14న సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

బెలుగుప్ప : మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఈనెల 12, 13, 14వ తేదీల్లో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఎంపిడిఓ సుబ్బరాజు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని 19 గ్రామ పంచాయతీ సర్పంచులు, కార్యదర్శులకు శానిటేషన్, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, జిపిడిపి స్ట్రూటీ, గ్రామ పంచాయతీ పరిపాలన, ఇతర అంశాలపై ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు.

హెచ్చెల్సీ కాలువ పరిశీలన

నార్పల : మండల పరిధిలోని వెంకటాంపల్లి గ్రామం వద్ద హెచ్‌ఎల్‌సి కెనాల్‌ను ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ గురువారం పరిశీలించారు. ఓవైపు వర్షం వస్తున్నా రైతులతో కలిసి కాలువలో పర్యటించారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు ఆలం వెంకట్ నరసానాయుడు, నాయకులు వెంకటేశ్వరనాయుడు, రాఘవనాయుడు, సాయినాథ్, రైతులు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

యువకుడి ఆత్మహత్య

గుత్తి : గుత్తి జిఆర్‌పి పరిధిలోని రాయలచెరువు రైల్వేస్టేషన్ వద్ద శుక్రవారం రైలు కిందపడి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. జీఆర్పీ ఎస్ఐ నాగప్ప, కానిస్టేబుల్ వాసు తెలిపిన వివరాల మేరకు.. నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలం ముద్దవరం గ్రామానికి చెందిన మూల పెద్ద తిరుపాల్ కుమారుడు ఎం.మనోహర్ (23) గుత్తి జీఆర్పీ పరిధిలో రైల్వే ప్యాకింగ్ మిషన్ కూలీగా పని చేస్తున్నాడు. ఈనేపథ్యంలో అనారోగ్యానికి గురైన మనోహర్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. ఘటనా స్థలాన్ని జీఆర్పీ పోలీసులు పరిశీలించారు.

మహారాజ శ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.295/2023

జి.లక్ష్మిప్రసూన ... అర్జీదారు
-వర్సెస్-
యం/యస్. వెంకట కనకదుర్గ ట్రావెల్స్ రెప్రజెంటెడ్ బై జి.క్రిష్ణకిషోర్ మరియు వగైరా
... రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసు

సాతన బాస్కర్ తండ్రి సుబ్బన్న,
బస్ నెం.ఎ.పి.27యు.బి.7111,
ఇంటి.నెం.7-406,రానిన్‌నగర్,(అదర్),
అనంతపురము టౌన్, ప్రస్తుత నివాసం.బళ్లారి రోడ్డు,
నారాయణపురం, అనంతపురము టౌన్ మరియు జిల్లా.

పై నెంబరులో యం.వి.ఓ.పి.లో అర్జీదారు 30-6-2022 తేదిన జరిగిన రోడ్డు ప్రమాదములో తనకు జరిగిన గాయములకు నష్టపరిహారము రూ.5,00,000/-లు ప్రమాదము జరిగిన రోజు నుండి 18% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన మీరు 13-08-2024 వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :13-08-2024

ఎ.మాదన్న,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.294/2023

గుర్రల.లక్ష్మన్న ... అర్జీదారు
-వర్సెస్-
యం/యస్. వెంకట కనకదుర్గ ట్రావెల్స్ రెప్రజెంటెడ్ బై జి.క్రిష్ణకిషోర్ మరియు వగైరా
... రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసు

సాతన బాస్కర్ తండ్రి సుబ్బన్న,
బస్ నెం.ఎ.పి.27యు.బి.7111,
ఇంటి.నెం.7-406,రానిన్‌నగర్,(అదర్),
అనంతపురము టౌన్, ప్రస్తుత నివాసం.బళ్లారి రోడ్డు,
నారాయణపురం, అనంతపురము టౌన్ మరియు జిల్లా.

పై నెంబరులో యం.వి.ఓ.పి.లో అర్జీదారు 30-6-2022 తేదిన జరిగిన రోడ్డు ప్రమాదములో తనకు జరిగిన గాయములకు నష్టపరిహారము రూ.3,00,000/-లు ప్రమాదము జరిగిన రోజు నుండి 18% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన మీరు 13-08-2024 వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :13-08-2024

ఎ.మాదన్న,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.

మహారాజ శ్రీ 7వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో
యం.వి.ఓ.పి.నెం.293/2023

గాండ్ల సుధాకర్ ... అర్జీదారు
-వర్సెస్-
యం/యస్. వెంకట కనకదుర్గ ట్రావెల్స్ రెప్రజెంటెడ్ బై జి.క్రిష్ణకిషోర్ మరియు వగైరా
... రెస్పాండెంట్లు

3వ రెస్పాండెంటుకు నోటీసు

సాతన బాస్కర్ తండ్రి సుబ్బన్న,
బస్ నెం.ఎ.పి.27యు.బి.7111,
ఇంటి.నెం.7-406,రానిన్‌నగర్,(అదర్),
అనంతపురము టౌన్, ప్రస్తుత నివాసం.బళ్లారి రోడ్డు,
నారాయణపురం, అనంతపురము టౌన్ మరియు జిల్లా.

పై నెంబరులో యం.వి.ఓ.పి.లో అర్జీదారు 30-6-2022 తేదిన జరిగిన రోడ్డు ప్రమాదములో తనకు జరిగిన గాయములకు నష్టపరిహారము రూ.2,00,000/-లు ప్రమాదము జరిగిన రోజు నుండి 18% ప్రకారము వడ్డీతో మరియు కోర్టు ఖర్చులు ఇప్పించమని కోరుతూ అర్జీదాఖలు చేసినాడు. ఇందులో 3వ రెస్పాండెంటు అయిన మీరు 13-08-2024 వ తేది పగలు 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హజరై మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల మీపరోక్షమున పై అర్జీని విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా :13-08-2024

ఎ.మాదన్న,
అర్జీదారు పరం అడ్వకేటు,
కర్నూలు.


నూతనంగా ఎన్నికైన పాఠశాలల ఛైర్మన్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే సోదరుడు నారాయణ

కార్యకర్తలకు రుణపడి ఉంటాం

ఎమ్మెల్యే గుమ్మనూరు సోదరుడు నారాయణ

ప్రజాశక్తి-గుత్తి

తన అన్న విజయానికి కృషి చేసిన టిడిపి, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ కుటుంబ సభ్యులు రుణపడి ఉంటామని ఎమ్మెల్యే సోదరుడు నారాయణ అన్నారు. గురువారం పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న టిడిపి కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన విద్యాకమిటీ ఛైర్మన్‌లు, వైస్‌ఛైర్మన్‌లను ఘనంగా శాలువా, పూలమాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుత్తిలో నెలకొన్న తాగునీటి సమస్యపై తన అన్న జయరామ్ సీఎం చంద్రబాబుతో చర్చించి పరిష్కరిస్తారని చెప్పారు. విద్యా కమిటీ ఛైర్మన్‌లు విద్యార్థుల చదువులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అంతకుముందు ఇటీవల తురకపల్లి గ్రామంలో చనిపోయిన రంగనాయకులు భార్య, పిల్లలకు నిత్యావసర వస్తువులు, రూ.5వేలు నగదును అందజేశారు. అలాగే ఎంగిలిబండ గ్రామానికి చెందిన చంద్రపాల్ అనే స్టోర్ డీలర్ రూ.5వేలు ఆర్థికసాయం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎంకె.చౌదరి,పి.రవితేజ,బర్దివలి, దిల్కాశీనా, కోనంకి కృష్ణ, జక్కలచెరువు ప్రతాప్, చికెన్ శీనా, సంపత్‌కుమార్, పి.సుధాకర్, ఎస్‌ఎం.బాషా, కమలమ్మ, మాజీ సర్పంచి లక్ష్మీనారాయణమ్మ, న్యాయవాది సోము, ఎంపీటీసీ జింకల నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

పుట్టుకతోనే మూసుకుపోయిన మూత్రనాళం

18 రోజుల బాబుకు లేజర్ శస్త్రచికిత్స-కిమ్స్ సవీరా వైద్యుల అరుదైన ఆపరేషన్


శస్త్ర చికిత్స వివరాలను వెల్లడిస్తున్న డాక్టర్ దుర్గాప్రసాద్

ప్రజాశక్తి-అనంతపురం

పిల్లలు పుట్టిన 12గంటల్లోగా సాధారణంగా మూత్రవిసర్జన చేయాల్సి ఉంటుంది. అయితే కొంతమందిలో మాత్రం అది సరిగా జరగదు. అయితే 18 రోజుల వయసు వచ్చేంత వరకూ ఓ చిన్నారికి మూత్రవిసర్జన సరిగా జరగకుండా, కేవలం బొట్లు బొట్లుగా మాత్రమే వస్తుండటంతో గుర్తించిన వైద్యులు.. అందుకు కారణాన్ని కనుక్కుని, లేజర్ శస్త్రచికిత్స చేసి ప్రాణదానం చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలను అనంతపురంలోని కిమ్స్ సవీరా ఆసుపత్రికి చెందిన కన్సల్టెంట్ యూరాలజిస్ట్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డాక్టర్ దుర్గాప్రసాద్ వెల్లడించారు. రోడ్డుపక్కన చికెన్ పకోడీ అమ్ముకునే చిరువ్యాపారి మేనరికం పెళ్లి చేసుకున్నాడు. దీనివల్ల బాబుకు జన్యు సమస్యలతో పుట్టుకతోనే మూత్రనాళం మూసుకుపోయింది. బాబు సమస్యను గమనించిన వైద్యులు కిమ్స్ సవీరా ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. తమ ఆసుపత్రికి వచ్చిన బాబు సమస్యను చూసి వెంటనే లేజర్ శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించామన్నారు. అయితే, కేవలం 18 రోజుల వయసున్న బాబు కావడంతో సంక్లిష్టమైన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇంత తక్కువ వయసున్న పిల్లలకు ఈ లేజర్ శస్త్రచికిత్స చేయడం ఇదే మొదటిసారి అన్నారు. పైగా, తల్లిదండ్రులు పేదవారు కావడంతో ఈ చికిత్స మొత్తం ఆరోగ్యశ్రీ పథకంలో పూర్తి ఉచితంగా చేశామన్నారు. శస్త్రచికిత్స విజయవంతమై బాబుకు అంతా నయమైందని వివరించారు. ఈ శస్త్రచికిత్సలో అనస్తీషియా వైద్యులు రవిశంకర్, పీడియాట్రిషన్ డా. మహేష్ కూడా పాల్గొన్నారు.

కొత్త క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలి

ఎఐఎల్‌యూ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో లాయర్ల నిరసన



నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

ప్రజాశక్తి-అనంతపురం అర్బన్

కొత్త క్రిమినల్ చట్టాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఎఐఎల్ యూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా గురువారం జిల్లాకేంద్రంలోని కోర్టు ముందు లాయర్లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎఐఎల్‌యు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఈరామసప్ప(వీర), ఎం.సతీష్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జూలై 1 నుంచి కొత్త క్రిమినల్ చట్టాలను దేశవ్యాప్తంగా అమలు చేయాలని నిర్ణయించిందన్నారు. ప్రజలు, మేథావులతోగానీ పార్లమెంట్‌లో గానీ ఎలాంటి చర్చలు జరపకుండా చట్టాలను ఆమోదించడం బాధాకరమన్నారు. వెంటనే కొత్త క్రిమినల్ చట్టాలను నిలుపుదల చేయాలని, కొత్త చట్టాలపై న్యాయవాదులు, ప్రజలతో చర్చించాలని, కోర్టుల్లో ఖాళీ ఉన్నా న్యాయమూర్తులు, ఉద్యోగులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఐఎల్ యు జిల్లా ఉపాధ్యాయులు జి.సి.ప్రకాష్, పురుషోత్తం, నాగరాజు, కమిటీ సభ్యులు అశోక్, సురేష్, అశోక్‌నాయక్, ధర్మేంద్ర, చంద్రశేఖర్, లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీల సమస్యలపై చర్చించడం హర్షణీయం

బుక్కరాయసముద్రం : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ సమస్యలపై కలెక్టర్‌తో చర్చించడం హర్షణీయమని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర కన్వీనర్ సి.చెన్నోళ్ల తిరుపాలు అన్నారు. గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శింగనమల నియోజకవర్గంలో ఇంతవరకూ ఏ ఎమ్మెల్యేగానీ దళితుల సమస్యలపై చర్చించిన పాపానపోలేదన్నారు. ప్రధానంగా కలెక్టరేట్‌లో నిర్వహించిన ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మోనిటరింగ్ కమిటీ సభ్యుల సమావేశంలో బండారు శ్రావణిశ్రీ శింగనమల మండలం రాచేపల్లి వద్ద ఉన్న తోళ్ల పరిశ్రమను ప్రారంభించాలని కోరడం సంతోషకరమన్నారు. ఇదే జరిగితే ఎంతోమందికి ఉపాధి లభిస్తుందన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న 77 ఎస్సీ, ఎస్టీ కేసుల పరిష్కరించాలని, సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో లోలూరు కుళ్లాయప్ప, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మందల పక్కీరప్ప, ఎంఆర్‌పిఎస్ నాయకులు, హెచ్.లింగమయ్య, ఎస్సీ, ఎస్టీ పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షుడు, ముచ్చుకోట శివయ్య, నాయకులు, రాఘవ, పవన్ కుమార్, సుబ్బన్న, తదితరులు పాల్గొన్నారు.

సప్తగిరి సర్కిల్‌లో తాత్కాలిక డ్రెయినేజీ


డ్రెయినేజీని పరిశీలిస్తున్న మేయర్ మహమ్మద్ వసీం

అనంతపురం కార్పొరేషన్ : నగరంలోని సప్తగిరి సర్కిల్ వద్ద మురుగునీరు రోడ్డు పైకి ప్రవహించకుండా తాత్కాలికంగా మురుగు కాలువ నిర్మిస్తామని మేయర్ మహమ్మద్‌వసీం తెలిపారు. డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య, అధికారులతో కలిసి గురువారం మురుగునీరు రోడ్డు మీదకు వస్తున్న ప్రాంతాన్ని పరిశీలించారు. జాతీయ రహదారి వెడల్పు చేయడంలో భాగంగా అనంతపురంలోని పలుప్రాంతాల్లో రోడ్డు పనులు పూర్తి అయ్యాయి. లలిత కళా పరిషత్ నుంచి జిల్లా గ్రంథాలయం వరకూ డ్రెయినేజీ కాలువ నీరు రోడ్డు మీదకు రావడంతో ఆ ప్రాంతంలో ఉన్న షాపు యజమానులు, ఆ ప్రాంతంలో వెళ్లే వాహనదారులు ప్రజలు ఇబ్బంది పడుతున్నట్లు అనేకసార్లు అధికారుల దృష్టికి తీసుకొచ్చారు జాతీయ రహదారుల శాఖ ఆధ్వర్యంలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు ఆలస్యం అవుతుండటంతో అప్పటి వరకూ తాత్కాలికంగా డ్రెయినేజీ నిర్మాణం చేపట్టి సమస్య తీరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బాలాంజనేయులు, సైపుల్ల బేగ్, నగరపాలక ఇఇ సూర్యనారాయణ, జాతీయ రహదారుల విభాగం సుధాకర్‌రెడ్డి, డిఇ సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన

గుత్తి : గేట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం జరిగిన రక్తదాన శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్ డైరెక్ట్ టాక్స్ అండ్ కస్టమ్స్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరంలో కళాశాల ఎండి జి.రఘునాథరెడ్డి, డైరెక్టర్ శ్రీవాణి నాతోపాటు వందమంది విద్యార్థులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో గేట్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ వీకే. పద్మావతమ్మ, సిజిఎస్టీ అనంతపురం డివిజన్ అసిస్టెంట్ కమిషనర్ జి.అనిత, మానవత రక్తదాతల సంస్థ ప్రతినిధి అమర్నాథ్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.